

### భారీ వర్షాలతో తెలంగాణకు

# తీవ్ర నష్టం

- కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షల సహాయం
- వరద ముప్పునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..రైతును ఆదుకుంటాం
- యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమ్మతులు
- డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
- ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

15



**హైదరాబాదు, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి -** తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిగారి సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్యా, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి పంపవలసిన నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయమందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు.

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు**

భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రిగారికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రిగారు ఆదేశించారు.

**ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు:**

ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

**ప్రతి కుటుంబానికి రూ.16,500:**

వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆన్లైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సహాయం:**

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు.

నవభూమి
హైదరాబాద్
10 సెప్టెంబర్,2024 మంగళవారం|పేజిలు:15
www.epaper.navabhoomi.in

# ఉల్లంఘనులపై వేటే!

- అన్ని రకాల అతిక్రమణలపై కఠిన చర్యలు
- ఇప్పటికే గ్రేటర్లో 7 వేలకుపైగా సస్పెన్షన్లు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ట్రాఫిక్ ఉల్లంఘనులపై పూర్తి స్థాయిలో కొరడా ఝుళిపించేందుకు రవాణా శాఖ సిద్ధమైంది.

దాదాపు 90శాతం వరకు రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణం కావడంతో మరింత కఠినంగా ట్రాఫిక్ నిబంధనల అమలుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం డ్రంకెన్ డ్రైవ్, నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ తదితర కొన్ని ఉల్లంఘనలకు మాత్రమే లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నారు. సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ లాంటి వాటికి చలానాలతో సరిపెడుతున్నారు. ఇక నుంచి ఇలాంటి ఉల్లంఘనలపైనా ఉదాసీనత ఉండకూడదని రవాణా శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతేడాది హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో 16,649 మంది లైసెన్సులను సస్పెండ్ చేశారు. ఈ ఏడాది ఇప్పటివరకు గ్రేటర్లోని మూడు జిల్లాల పరిధిలో 7,565 లైసెన్సుల సస్పెన్షన్‌కు రవాణా శాఖ నిర్ణయించింది. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులే అధికం. ఇతర కొన్ని ఉల్లంఘనలకు చలానాలు రాస్తున్నా.. కొందరు వాహనదారుల్లో మార్పు కనిపించడం లేదు. దీంతో అన్ని రకాల ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారి లైసెన్సులు 3-6 నెలల పాటు సస్పెండ్ చేయనున్నారు. దీంతో వాహనాలు నడిపే అవకాశం కోల్పోతారు. లైసెన్సు సస్పెన్షన్ సమయంలో వాహనాలు నడిపితే కేసులు నమోదుచేయనున్నారు. లైసెన్సులు సస్పెండ్ చేస్తే.. విదేశాలకు వెళ్లే యువతకు నష్టమే.



## సొసైటీల్లో లేకున్నా

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు

- రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**కుత్బుల్లాపూర్-నవభూమిప్రతినిధి:** హౌసింగ్ సొసైటీలు, అక్రిడియేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కలుకూరి రాములు పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహాత్ అలీ,



హెచ్‌యూజే అధ్యక్షుడు శిగ శంకర్‌గౌడ్, రాంనారాయణ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. -పూర్తి వార్త 7లో

## తెలంగాణ భాష, యాస అభివృద్ధికై కృషి చేసిన మహానేత కాళోజి నారాయణ రావు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు హరీశ్, పల్లారాజేశ్వర్ రెడ్డి,కె .పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** భాష, యాస అభివృద్ధికై అనునిత్యం తపించిన మహానేత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నగరంలోని బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ భాష దినోత్సవ" కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారితో కలిసి ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద్, పల్లా రాజేశ్వర్ రెడ్డి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్ నందు సౌమ్య మెడికల్ దగ్గర శ్రీ వాసవి సేవక్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నవీన్ హాజరు అవ్వడం జరిగింది. ప్రగతి నగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి పైన ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, వరగాని వాసు, రామచంద్రనాయక్, వెంకటేష్, సదాశివ, ప్రదీప్, అనిల్, స్వామి రెడ్డి, ఉప్పల వంశీ, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఖమ్మం వరద బాధితులకు అండగా నిలుద్దాం

- మానవత్వాన్ని చాటుకుందాం
- మైనంపల్లి సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ కృషి అమోఘమైంది
- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** అకాల వర్షాలతో అతలాకుతలం అయిన ఖమ్మం ప్రజానీకాన్ని అన్ని విధాలుగా అందుకునేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని టీ.పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు



మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఖమ్మం ప్రజల సహాయార్థం నిత్యావసర వస్తువులను అందించే కార్యక్రమాన్ని కొంపల్లిలోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఆయన ముఖ్యతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... అకాల వర్షాలతో ఖమ్మం ప్రజలు ఆస్తులతో పాటు అప్పులను పోగొట్టుకున్నారని ఇలాంటి కష్ట సమయంలో వారిని మానవత దృక్పథంతో ప్రజలందరూ అందుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్దన్ రెడ్డి, ఉప్పల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ప్రవీణ్ రెడ్డి, కొలను హన్మంతరావు, నక్క ప్రభాకర్ గౌడ్, కున్న శ్రీశైలం గౌడ్, భూపాతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలన

# రైతుల పట్ల యమపాశంగా మారింది

- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే టి .హరీష్ రావు ,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విమర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి–** బాధతో ,దుఃఖం తో పెట్టాల్సి వస్తోంది అన్నదాత పట్ల ప్రభుత్వంది వంచన .తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది .మేడ్చల్ లో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు లేఖ రాసి మరీ సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు ..సురేందర్ రెడ్డి కి %ఖుజూస్త్రజఎ% లో అప్పు ఉంది .సురేందర్ రెడ్డి అమ్మకు లక్షా 15 వేలు ,సురేందర్ రెడ్డి కి లక్షా 92 వేలు అప్పు ఉంది .బ్యాంకు మేనేజర్ అనిరుద్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని చెప్పడం తో సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు .సురేందర్ రెడ్డి ఆత్మహత్య లేఖ లోని ప్రతి అక్షరం రేవంత్ రెడ్డి ని నగ్న స్వరూపాన్ని బయటపెట్టింది .రేవంత్ రెడ్డి పూటకో మాట పొద్దు తిరుగుడు కంటే వేగంగా మారుతోంది .రేషన్ కార్డు లింకు లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పావ్ .సురేందర్ రెడ్డి ఆత్మహత్య రేషన్ కార్డుకు రైతు రుణ మాఫీకి ఉన్న లింక్ ఉన్నదని నిరూపితం అయ్యింది ..రేవంత్ పాలనకు సురేందర్ రెడ్డి లేఖ ఓ పంచనామా లాంటిది .రైతు రుణమాఫీ ఆంక్షలతో రేవంత్ కుటుంబ బంధాల్లో చిచ్చు పెట్టారు ..కేసీఆర్ కుటుంబ బంధాలు బలోపేతం చేస్తే వాటిని విచ్ఛిన్నం చేసిన దరిద్రపు గొట్టు ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం .నా నియోజకవర్గం లో జక్కాపూర్ గ్రామం లో గురజాల బాల్ రెడ్డి కుటుంబం లో ముగ్గురికి రుణం ఉంది .వారికి ఆరు లక్షల అప్పు ఉంటె కేవలం రెండు లక్షలే మాఫీ అవుతోంది ..ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి .ఇది రైతుల పాలిట రేవంత్ చేసిన మోసం ,దగా కాదా ? .రైతు రుణ మాఫీ ఎగ్గొట్టడానికి రేవంత్ ప్రభుత్వం 31 సాకులు చూపెడుతోంది .నారాయణ్ పేట గ్రామం లో నల్ల మణెమ్మ అనే రైతుకు లక్ష రూపాయల అప్పు ఉంది .ఆమె భర్త 2010 లో మరణించారు ..ఆయన ఆధార్ కార్డు తెస్తేనే రుణ మాఫీ చేస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు .2010 లో ఆధార్ కార్డు యే ఇవ్వనప్పుడు ఆధార్ కార్డు ఎలా తెస్తారు ?.కుంభాల సిద్దారెడ్డి ,చాట్ల హరీష్ అనే రైతులకు భార్యల ఆధార్ కార్డులు తెమ్మంటున్నారు ..వారికి పెళ్లిళ్లే కాలేవు ..ఆధార్ కార్డులు ఎక్కడ్నుంచి తెస్తారు ?..ఇలాంటి వాళ్ళు ఎంత మందో ఉన్నారు ..రుణ మాఫీ కోసం వాళ్ళు పెళ్లిళ్లు చేసుకోవాలా ?.20 లక్షల మందికే ఇప్పటిదాకా రుణ మాఫి అయ్యింది ...21 లక్షల రైతుల మంది కి ఇంకా కావాలి .రుణ మాఫీ అయ్యింది నన్ను బావిలో దూకమని రేవంత్ అంటున్నారు ..ఇపుడు ఎవరు బావిలో దూకారు .కాంగ్రెస్ సర్కార్ కంజూస్ సర్కార్ ..ఇది కటింగ్ ప్రభుత్వం .కాంగ్రెస్ అంటే కోతలు అన్నట్టుగా తయారైంది .ఎన్నికలపుడు కట్టు కథలు చెప్పారు .చేతి గుర్తుకు ఓటేస్తే కోతలే మిగిలాయి .సురేందర్ రెడ్డిని చంపిందే కాంగ్రెస్ ప్రభుత్వం .అది ఆత్మహత్య కాదు ..ప్రభుత్వం చేసిన ఆత్మహత్య 2 లక్షల ఋణం పైన ఉన్న వారు మిగతా డబ్బు బ్యాంకులకు కట్టాలి అంటున్నారు ..ఎందుకు కట్టాలి .మోకాలికి బోడి గుండుకు ఎందుకు లింక్ పెడుతున్నారు ?.కేసీఆర్ హయం లో ఇలాంటి నిబంధనలు ఏవైనా ఉన్నాయా ?.వ్యవసాయ రంగం లో కొత్త కొత్త పదవులు ఏర్పాటు చేస్తున్నారు .రైతు రుణమాఫీ చేయని వారికి ఇన్ని పదవులు ఎందుకు ?.రైతుల ఆత్మహత్యలు పెంచడానికా ఈ పదవులు ?.ఇప్పటిదాకా 470మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు .రైతు భరోసా అనేది బ్రహ్మ పదార్థం అయ్యింది .పెట్టుబడి సాయం అర్థం తెలుసా ? .కేసీఆర్ పదకొండు విడతలుగా రైతు బంధు ఇచ్చారు .యాసంగి పంట వేసే టైం వస్తోంది ..వానా కాలం రైతు బంధు ఇవ్వరా ? .వడ్లకు బోనస్ బోగస్ గా మారింది .సన్న వడ్లకే బోనస్ అని సన్నాసులే అంటారు .ఆగస్టు 15 లోగా రుణ



మాఫీ చేస్తానని చెప్పి చేయనందుకు రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి .రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు .రైతుల కోసం బీ ఆర్ ఎస్ ప్రాణాల కు తెగించి పోరాడుతుంది .తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన పార్టీ బీ ఆర్ ఎస్ .మాకు రుణ మాఫీ పై వచ్చిన ఫిర్యాదులను గవర్నర్ కు అందజేస్తాం .ఇప్పటిదాకా లక్షా 32 వేల ఫిర్యాదులు మాకు వచ్చాయి .రాష్ట్రం లో శాంతి భద్రతల పరిస్థితి గురించి మాట్లాడాను .ఇది వాస్తవం కాదా ?.పోలీసు అధికారుల ఎవరి వత్తిడి కో తలొగ్గి మాట్లాడొద్దు .కేసీఆర్ హాయం లో పోలీసులకు స్టేషనరీ ఖర్చుకు నెలకు డబ్బులు కేటాయించాము ..ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ..దాని పై పోలిసు అధికారుల సంఘం ఎందుకు మాట్లాడదు ? ..ఉమ్మడి మెదక్ జిల్లాలో పోలీసులకు సరెండర్ లీవ్ ఏంక్యాష్ మెంట్ ఎందుకు కావడం లేదు ..దానిపై పోలిసు అధికారుల సంఘం ఎందుకు ప్రశ్నించదు ? ...నాకు పోలీసు అధికారుల సంఘం మీద కోపం లేదు .రేవంత్ పాలనలో మత కలహాలు పెరిగి పోయింది నిజం కాదా ? .తొమ్మిది నెలల రేవంత్ పాలన లో 247 ఇల్లీగల్ వెపన్ కేసులు నమోదయ్యింది ఆయన గుర్తు చేశారు.

## ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య తెలిపారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు ఆమె తెలిపారు ఈ మార్పును అనుసరించి అర్జీదారులు బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని దివ్య ఒక ప్రకటనలో తెలిపారు

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

### మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంపపెట్టు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యం. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యం. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారని ఆశిస్తున్నాం.

## 16 వ ఆర్థిక సంఘం సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** 16 వ ఆర్థిక సంఘం సమావేశంలో పాల్గొన్న ఫైనాన్స్ శాఖ ప్రత్యేక రదాన కార్యదర్శి రామకృష్ణ రావు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎం .డి అశోక్ రెడ్డి హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని రకదే తనజీ, నిజామాబాద్ మేయర్ నీతూ కిరణ్, ఫీర్జాదిగూడా  మేయర్ అమర్సింగ్, బాదంగా పేట మేయర్ చిగురింత పారిజాత, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ లతో కలిపి 17 మున్సిపాలిటీల సభ్యులు





## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ

# ప్రారంభించిన సీఎం రేవంత్

■ **కొండా లక్ష్మణ్ పేరిట హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్**



**హైదారాబాద్, సెప్టెంబర్ 9,నవభూమి ప్రతినిధి-** తెలంగాణ  విద్యార్థులలో చేరాలంటే ఒడిశా, ఏపీకి వెళ్లాల్సిన పరిస్థితి. తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు పదేళ్లుగా చర్యలు తీసుకోలేదు. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే  ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసాం. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇనిస్టిట్యూట్ ఉండి తీరాలని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ సంవత్సరమే ఇనిస్టిట్యూట్ మొదలుపెట్టాలని మేం అధికారులను ఆదేశించాం. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసాం వచ్చే ఏడాది నుంచి స్కిల్స్ యూనివర్సిటీలో  భవనం ఉండేలా చర్యలు తీసుకుంటాం నేత కార్మికుల కళ్లలో ఆనందం చూడాలని రూ.290కోట్ల బకాయిలు విడుదల చేసాం. గతంలో ఆర్భాటం,సినీ తారల తతళుకు బెళుకులు తప్ప.. నేతన్న ఆత్మగౌరవంతో బ్రతికే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ మేం బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం.. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. ఏడాదికి ఒక్కో సభ్యురాలికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంచి డిజైన్, క్వాలిటీ తో ముందుకు రావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ఏడాదికి దాదాపు కోటి 30 లక్షల చీరల ఆర్డర్ ను నేతన్నలకు ఇవ్వనున్నాం. సమాఖ్య సంఘాల ఎన్నికల నిర్వహణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశిస్తున్నా. రూ.30కోట్లున్న చేనేత రుణాలు మాఫీ చేసి చేనేత కార్మికుల రుణ విముక్తులను చేస్తాం. రైతన్న ఎంత ముఖ్యమో మాకు నేతన్న కూడా అంతే ముఖ్యం. మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా మీకు అండగా ఉంటా. ఎలక్షన్, సెలెక్షన్, కలెక్షన్ చేసిన వారిది త్యాగం కాదు, తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన కొండా లక్ష్మణ్ బాపూజీది అసలు సిసలైన త్యాగం. త్యాగానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ.  కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని  నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన జీవో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా..










## ప్రజల జీవితాలలో వెలుగు నింపే దిశగా

# సత్య ప్రచారక్ సమాజ్ పయనించాలి

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు మోహన్ బైరాగి నేతృత్వంలో ప్రారంభం అయిన సత్య ప్రచారక్ సమాజ్ డిజిటల్ మీడియా వెబ్సైట్ ను సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేనిసాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రస్తుత సమాజం లో మనువాదులుపెట్టుబడిదారులు,సామ్రాజ్యవాదులు చేస్తున్న అబద్ధాలను, అసత్య ప్రచారాలను ఎండగడుతూ, బట్టబయలు చేస్తూ, నిజాలను నిగ్గు తేల్చుతూ సత్యాన్వేషణ చేస్తూ,ప్రజల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ప్రయాణం సాగించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలు అధికారమే పరమావధిగా మతం పేరుతో అబద్ధాలను ప్రచారం చేస్తుంటే యువకులు నిజాలు తెలుసుకోకపోవడం వల్ల భవిష్యత్తు తరాలకు అబద్ధమే ప్రచారమయ్యే ప్రమాదం ఉందని కావున సత్యప్రచారక్ సమాజ్ నిజాలను ప్రచారం చెయ్యడానికి పూనుకోవడం మంచి ప్రయత్నమని తెలిపారు.హిమాయత్ నగర్ సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కెలపల్లి శ్రీనివాస్ రావు,బాలమల్లేశ్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ,భాగం హేమంత్ రావ్,సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ జర్నలిస్ట్ బాలరాజ్ పాల్గొన్నారు.



# సనత్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కోట నీలిమ బేగంపేట డివిజన్లో గణేష్ మండపాలను సందర్శన



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 9 (నవభూమి ప్రతినిధి),** సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ బేగంపేట డివిజన్‌లో గణేష్ మండపాలను సందర్శించారు.గణేష్ మండపాలను సందర్శించి, ప్రజలతో మాట్లాడారు, మరియు వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తుల భద్రత మరియు సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రతీ మండప నిర్వాహకులను అభినందించారు మరియు భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశాల్, కృష్ణ, అభిషేక్, సుమిత్, మనోజ్, సీనియర్ నాయకులు మరియు యువ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథుడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 నవభూమి :** సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్. వేణుగోపాల నాయుడు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, ఈసీ సభ్యులు బాపురావు, టీ.శ్రీనివాస్ సహా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల నాయుడు అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లో మట్టి వినాయకుడిని పూజిస్తూ పర్యావరణానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నవరాత్రులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయక సాగర్ లో నిమజ్జనం చేస్తామని ఆయన చెప్పారు.

# రోడ్డుల సమస్యలను పరిష్కరించాలని జోనల్ కలిసిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** గాజులు రామాపురం కైలాష్ హిల్స్ షిర్డీ హిల్స్ కాలనీ వారితో కలిసి పార్క్, కమిటీ హాల్, రోడ్ల సమస్యలపై జోనల్ కమీషనర్ ను కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

## ■ మాలమహానాడు డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి–** టి. పి .సి .సి. అధ్యక్ష పదవిని చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ కి. వినతిపత్రం ఇచ్చిన మాల మహానాడు తల్లమల్ల హసేన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమం గురించి ఎన్నికల మానిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని.

ఆనాటి ప్రకటనతో దళితులు గిరిజనులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి గెలిపించారని. దళిత గిరిజన అండతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ టి , ఎస్ సి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని .ఆదివారం నాడు హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ శాసనమండలి సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి వినతిపత్రం ఇచ్చినారు.

**చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్,**
**1ఎస్సి, ఎష్టి రిజర్వేషన్స్ పెంపు**

జనాభా దామాషా ప్రకారం ఎస్సి రిజర్వేషన్లు 15% నుండి 18%, ఎస్టీ రిజర్వేషన్లు 6% నుండి 12% శాతం వరకు పెంచాలి. 2.లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తంలి. ప్రతి నిరుపేద దళితునికి 15 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం.

3.లిప్రత్యేక రిజర్వేషన్లు
ప్రభుత్వ ప్రోక్యూర్ మెంట్, అన్ని కాంట్రాక్టు లలో , ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, మరియు ప్రైవేట్ విద్యాసంస్థలలో, ప్రైవేటు కంపెనీలలో రిజర్వేషన్లు కల్పన.
4.ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం
ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు వర్తింపు
5.అసైన్డ్ భూముల పునరుద్ధరణ సమాన హక్కులు.
గత ప్రభుత్వం గుంజుకున్నా ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూములను తిరిగి అసైన్లకే హక్కులు పునరుద్ధరణ. మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసిన వారిలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడ్ల నాగరాజ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గిడ్ల పరం జ్యోతి రావు,గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ బొల్లు సత్యనారాయణ, నిజామాబాద్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నాంది వినయ్ కుమార్, న్యాయవాది కట్ట సుధాకర్ తదితరులు ఉన్నారు

# మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది

## ■ రవీంద్రభారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి–** జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్ఆర్ నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవు మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు.. అది మనకు మనమే పెంచుకోవాలి. ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ విధానం.. జర్నలిజం కూడా వ్యవస్థల్లో ఒక భాగమే. ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే పరిస్థితులు దాపురించాయి. కొందరు చేసే పనులతో జర్నలిస్టులందరికీ చెడ్డపేరు వస్తోంది. కొంతమంది జర్నలిస్టు పదం అర్థాన్నే మార్చేస్తున్నారు. అలాంటి వారిని నియంత్రించే బాధ్యత మీపైనే ఉంది. నిజమైన జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి. ముఖ్యమంత్రి హోదానూ అవమానపరిచేలా వ్యవహరిస్తున్నారు. కేవలం రాజకీయ పార్టీల యజమానులను రక్షించేందుకే వారు ప్రాధాన్యతనిస్తున్నారు. అలాంటి వారిపై తీసుకునే చర్యలను నిజమైన జర్నలిస్టులు ఆపాదించుకోవద్దు.







నిజమైన జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఆరోగ్య భద్రత కార్డులు, అక్రిడేషన్ ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం మీడియా కాడమీ కొత్త విధి విధానాలు తయారు చేయాలని ఆదేశిస్తున్నా. వాటికి కేబినెట్ ఆమోదం తెలిపే బాధ్యత మేం తీసుకుంటాం. తెలంగాణకు టూరిజం, ఎనర్జీ, స్పోర్ట్స్ పాలసీలు లేవు. గత పదేళ్లుగా తెలంగాణకు అసలు పాలసీలే లేవు. మేం మీలో ఒకరమే... మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే. మీడియా అకాడమీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ.10కోట్లు ఇస్తున్నా.. ఇళ్ల స్థలాల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దు. అర్హులైన వారిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తాం. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో మనందరం భాగస్వాముల మవుదాం.

# అల్వాల్ డివిజన్ సమస్యలపై ప్రజావాణిలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 9 :** అల్వాల్ డివిజన్ పరిధిలో ఉన్న పార్కులు, రొడ్డుల ప్యాచ్ వర్క్స్, స్ట్రీట్ లైట్లు, పెండింగ్‌లో ఉన్న శ్రీనివాసనగర్ రోడ్ మరియు పారిశుధ్యంపై ప్రజావాణిలో అర్జి పెట్టుకున్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి సందర్భంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వివిధ అర్జీలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పార్కుల నిర్వహణ గురించి, వివిధ కాలనీలలో ఉన్నటువంటి రోడ్లను ప్యాచ్ వర్క్ చేయాలని, పలు కాలనీలలో స్ట్రీట్ లైట్లు



మరమ్మతులు చేయాలని, శ్రీనివాస్ నగర్ లో రోడ్డు, పారిశుధ్యం నిర్వహణ,, తదితర పనులు చేయాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, ప్రేమ్, గిరి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు








**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసం సమీపాన అభిమానులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు వీఆర్సీ యూత్ మెంబర్స్ కృష్ణ, నవీన్, సాత్విక్,శ్రీను,రాజు తదితరుల ఆధ్వర్యంలో ఈ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు ఎంపీ రవిచంద్ర తన కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీల, మనుమరాలు సహశ్రికలతో కలిసి గణనాథుడికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు పూజారి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు

# మేడ్చల్ న్యాయవాదికి వల్లూరు అవార్డు



**మేడ్చల్ - నవభూమి :** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన అవార్డును మేడ్చల్ కు చెందిన యువ న్యాయవాది రాకేశ్ అందుకున్నారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞ శర్మ, సినీ హీరో సుమన్, తెలంగాణ బిప్. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ అవార్డును అందజేశారు. వారి నుంచి రాకేశ్ శర్మ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక, న్యాయ సేవలను గుర్తించి, ఉత్తమ న్యాయ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు.

# ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు బీ ఆర్ ఎస్ కేంద్ర కార్యాలయం లో ఘనంగా జరిగాయి .కాళోజి చిత్రపటానికి పలువురు బీఆర్ఎస్ నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు



# తెలంగాణ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు అభినందనలు

- దూల పల్లిలో మైనంపల్లి హనుమంత్ రావు ఇంట్లో అల్పహార విందులో పాల్గొన్న టీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ, దూలపల్లి లోని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందు సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసిన సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , ఏ- బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ బి- బ్లాక్ అధ్యక్షులు బొంగునురి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్ ప్రభాకర్ గౌడ్, గడ్డం రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గణేష్ డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి , ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్ నాయకులు, ఐఎన్ టియుసి నాయకులు పాల్గొన్నారు.



# ప్రశాంతనగర్ వినాయకుడి మండపం వద్ద అన్నదానం కార్యక్రమం

- వినాయకుడిని నిమజ్జనానికి ఐడిపిఎల్ నుంచి ఊరేగింపుతో సూరారం లింగం చెరువు వరకు సాగిన యాత్ర
- జైజై గణేష్ జై బోలో భక్తులు నినాదాలతో వెళ్లి నిమజ్జనం చేశారు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ వినాయక మండపంలో, యువకుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు పులి బలరాం అలాగే మనీష్, తేజ ఇతర బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. స్థానిక బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాగ్యారధి డిగ్రీ కాలేజీ లో వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం, భాగ్య రధి డిగ్రీ కళాశాల విద్యార్థులు , నిర్వహణ సమన్వయంతో లార్డ్ గణేశ్ మహారాజ్ విగ్రహ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఊరేగింపు ఐడిపిఎల్ రోడ్ నుండి సురారం లింగం చెరువు వరకు సాగింది.కార్యక్రమంలో భాగ్యరధి డిగ్రీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ గోవింద్ రెడ్డి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, రాయల్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ రమేష్ గంధం పాల్గొన్నారు. కళాశాల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మాత్రమే కాకుండా అన్ని గ్రూపుల నుండి విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొన్నారు.లడ్డూ వేలం ద్వారా రూ. 21500 పలికింది, మరియు ఈ వేలం ద్వారా వచ్చిన డబ్బులను సామాజిక అవసరాలకు వినియోగిస్తామని విద్యార్థులు తెలిపారు.





# మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాలలో

# కాళోజీ నారాయణరావు 111వ జయంతి



**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** ఒక్క సిరా చొక్కా లక్ష మెదళ్లకు కదిలికనీ, కలం అక్షరం యొక్క గొప్పదనాన్ని ప్రజలకు చాటిచెప్పిన గొప్ప యోధుడు కాళోజి నారాయణ రావు అని అశ్వాపురం మండలం మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశైలి పుట్టక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని, నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకు వ్యతిరేకంగా అతను తన కలంను ఎత్తాడని అన్నారు. కాళోజి నారాయణరావు స్వతంత్ర పోరాటాలను తెలంగాణ అస్తిత్వాన్ని కి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రాంతం ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు అనే ఆశయాన్ని తెలియపరుస్తూ పుస్తకము యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కలం అక్షరం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు అందించి అక్షరం ఔన్నత్యాన్ని చాటి చెప్పారని అన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

■ సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ: మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి–** పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు.. తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని, తెలంగాణ యాసకు, భాషకు జీవంపోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహానీయుడు కాళోజీ నారాయణరావు అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ నారాయణరావు 108వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ – మానవతా విలువలు అనే అంశంపై రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యతిధిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కాళోజి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. ముఖ్యంగా స్థానిక భాషకు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని, ఇతరుల భాషను అనుకరించే బానిస భావన పోవాలని, ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లుబికుతుందని అన్నారు. కాళోజీ కవితా సంకలనం 'నా గొడవ'లో ఆయన వ్రాసిన అనేక పద్యాలను ఆయన ఉటంకిస్తూ ఆయన కవితాశక్తిని, బావుకతను, పోరాట ప్రతిభను, తెలంగాణ తపనను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తుచేసుకున్నారు. తెలంగాణ భాషకు, యాసకు, సాహిత్యానికి చేసిన కృషికి గుర్తుగా కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని వివరించారు. అంతటి మహానీయుడు తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణమని కొనియాడారు. ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ చిరస్మరణీయులని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాళోజిలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని, ధైర్యాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నమోజు బాలాచారి, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా,మామిడి హరికృష్ణ, ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ డా. నల్లగుంట్ల యాదగిరి రావు, నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవాదాసు, తదితరులు పాల్గొన్నారు

## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**మేడ్చల్ – నవభూమి:** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సంధర్భంగా మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహ రెడ్డి మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు చిత్ర పఠానికి పూలమాల వేసి నివాళులులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిక్కచ్చిగా పోరాడిన మహా వ్యక్తి కాళోజీ నారాయణ రావు అని తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యగా మరియు ప్రజల గొడవ ను తన గొడవగా తీసుకొని "నా గొడవ" పేరుతో కాళోజీ కలం నుంచి అద్భుతమైన రచనలు జాలువారాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి , కౌన్సిలర్లు జకట దేవరాజు , తుడుం గణేష్ , మర్రి శ్రీనివాస్ రెడ్డి , జంగ హరికృష్ణ యాదవ్,కౌడె మహేష్ , కో ఆప్షన్ మెంబర్ నవీన్ రెడ్డి , నాయకులు శ్రవణ కుమార్ గుప్తా , మల్లేష్ గౌడ్ ,మధుకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గణనాథున్ని దర్శించుకొని పూజలు నిర్వహించిన రావుల శేషగిరి






**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ పరిధిలో వినాయక మండపాలను దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినేత, మురళి కృష్ణ , జగదీష్ మహేందర్ రెడ్డి తదితర బిజెపినాయకులు పాల్గొన్నారు

## రెండో రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా పూజా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం లో రెండవ రోజు గణేష్ నవరాత్రుల సందర్భంగా 125 డివిజన్ గాజులరామారంలో ప్రకాశం పంతులు నగర్ , సుందరయ్య కాలనీ , భవాని నగర్ , సుభాష్ చంద్రబోస్ నగర్ , షిరిడి హిల్స్ కాలనీలలో గణేష్ మండపంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న .టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి



### శ్రీ మహా గాయత్రి హుడా లేఅవుట్ గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

■ విగ్రహ దాత శ్రీమతి ఆర్ -రేష్మ,జగ్గారెడ్డి.

■ లడ్డు దాత రామ్మోహన్ గౌడ్





**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్–** హయత్ నగర్ మహా గాయత్రి హుడా లేఅవుట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నాము. పండుగ లలో మొదటగా కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ గణేష్ ఉత్సవాలు విఘ్నేశ్వరుని పూజ నవరాత్రులు జరుపుకొనుట వలన సకల పాపాలను తొలగి ఆయురారోగ్యం అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణాలనుంచి మనకు తెలియజేయడం జరిగినది. ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఇంత భక్తి భావంతో ఒక సమూహంగా యా వత్తు తెలంగాణ రాష్టం మొత్తం కూడా ప్రతి కాలనీలో ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ. మా కమిటీ వాసులందరికీ, విగ్నేశ్వరుని ఆశీర్వాదాలు ఉండాలని, ప్రతి సంవత్సరం మా కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, బ్రాహ్మణోత్రులచే, వేదమంత్రాలతోటి, పూజా కార్యక్రమాలు నిర్వహణ ఉంటుంది, ప్రతిరోజు మండపం దగ్గర సాంస్కృతిక, కోలాటాలు, పాటల పోటీల నిర్వహణ తదితర కార్యక్రమాల తోటి ఈ కాలనీవాసుల ప్రజలందరికీ ఉత్సాహం నింపే విధంగా నిర్వహణ ఉంటుంది. కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, 14 /9 /2024 శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహణ నవరాత్రులు బ్రాహ్మణో తరులచే వేదమంత్రాల తో పూజింపబడిన గణపతి శోభాయాత్ర, ఆదివారం 15/ 9/ 2024 సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమగును, ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కాగలరు. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు దేవ్ సింగ్, జనరల్ సెక్రెటరీ లింగం, సతీష్ కుమార్, చుక్కారెడ్డి, రంగారెడ్డి, మధు, రామ్ రెడ్డి, జగ్గారెడ్డి, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ 2వ డివిజన్ మై స్పేస్ అపార్ట్మెంట్స్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినం మూడవ రోజు సందర్భంగా విఘ్నేశ్వరుడుకి



డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, కార్పొరేటర్ చిట్ల దివాకర్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు .

# 34వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సుభాష్ చంద్రబోస్ యూత్







**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి;** సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఆధ్వర్యంలో34వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు. అధ్యక్షులు: ముత్యాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ అతను మాట్లాడుతూ మా గణపతి ప్రత్యేకతగా 11116 నెమలి ఈకలతో అలంకరణ చేశాము మరో గణపతి వేయి 1116 ముత్యాలతో అలంకరణ చేశాము అన్ని పండుగలలో కెల్లా మొదటగా జరుపుకునే ది వినాయక చవితి పండుగ ఈ పూజ నిర్వహించిన వారికి విఘ్నాలు తొలగి అష్ట ఐశ్వర్యాలు పొందుతారు,అని కుల మత రహితంగా.ఈ ఉత్సవాలను జరుపుకుంటారు మా కాలనీవాసులందరికీ విఘ్నేశ్వరుని ఆశీర్వాదం ఉంటుందని ఆయన కొనియాడారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించబడును వేదమంత్రాలతో పూజించుకున్న గణేశుడి నిమజ్జనం 17వ తారీకు సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో నిర్వహించుదము ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల అనిల్ కుమార్ రెడ్డి,పోచంపల్లి గిరిధర్ తడకమల్ల రవికుమార్, ఎర్ర గిన్నెల సురేష్ బాబు, బొల్లెపల్లి సాయి కృష్ణ,సూగురు సతీష్, శివమణి,సంతోష్,కర్ణాకర్, నాగబాబు,నాసిఫ్, సందీప్, సాయికుమార్ సాయి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కృషిచేస్తాం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాదు, మేనేజింగ్ ట్రస్ట్ కె. రఘురామన్ గార్ల సహాయ సహకారాలతో సుమారు 2.00 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ చదువుతోనే మనలోని అజ్ఞానం తొలగినపుడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, ఎంఈవో హరిశ్చంద్ర, హెడ్ మాస్టర్ కృపాకర్, ఎంఆర్పి రమేష్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గా రావు, రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ గుప్తా, కోశాధికారి గోవింద్, పాస్టర్ సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, సీడీ రాజు, బాబు, షేక్ రాజు, చంద్ర మౌళి పాల్గొన్నారు.





# అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం చేస్తాము..

# సొసైటీలో లేకున్నా ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం

■ స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి








**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె రాములు పదవి బాధ్యత స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జోహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందన్న కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు. హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో పేదలపై బుల్డోజర్ రాజకీయం చేస్తున్నారు

■ మీడియాతో మాజీ ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్




**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** ప్రజల వ్యతిరేకతతో హైడ్రామా హైడ్రాప్ అయింది హైడ్రా విధివిధానాలు ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించలేదు హైడ్రా పేరుతో ప్రభుత్వ వ్యతిరేకతను రేవంత్ రెడ్డి పక్కదారి పట్టిస్తున్నారు బ్లాక్ మెయిల్ చేసి వసూలు చేసి ఎన్నికల ఖర్చులకు పంపాలనే అజెండా ఉంది మురళీమోహన్,రేవంత్ రెడ్డి సోదరుడికి నోటీసులు ఇస్తారు పేదల ఇళ్లపై పడి సమయం ఇవ్వకుండా కూలగొడుతున్నారు పెద్దల ఇళ్ళు కూలగొట్టమని ప్రభుత్వం ఇచ్చిన ప్రెస్ నోట్ లో ఉంది గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన డైరెక్షన్ మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలో చెరువుల ఎఫ్.టి.ఎల్ నిర్ధారించాలని చెప్పింది మానవ జీవన విధానం ప్రారంభం అయింది నదుల పక్కన హెచ్.ఎం.డి.ఏ పరిధిలో 2,568 చెరువులకు ఎఫ్.టి.ఎల్ నిర్ధారించాలని హై కోర్టు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చారు ఇప్పటి వరకు 260 చెరువులకు మాత్రమే ఎఫ్.టి.ఎల్ నిర్ధారణ జరిగింది హైడ్రా చేస్తున్న చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయి ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇళ్లను కూల్చాలి అంటే వారికి పునరావాసం కల్పించాలని హైకోర్టు చెప్పింది చెరువు పరిధి నిర్ధారణ కాకుండా నోటీసులు ఎట్లా ఇస్తారు రాజకీయ కక్ష సాధింపులకు హైడ్రాను వాడుకుంటున్నారు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదు సీఎం రేవంత్ రెడ్డికి ఫైళ్లు ఎవరికి పంపాలో తెలియడం లేదు ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారు రైతు రుణమాఫీ చేయాలని ధర్నా చేస్తే తుంగతుర్తిలో మాపై దాడులు చేశారు వరద భాదితుల వద్దకు వెళ్తే ఖమ్మంలో మాజీమంత్రులపై దాడులు చేశారు యూపీలో బుల్డోజర్ రాజకీయాలను రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారు తెలంగాణలో రేవంత్ రెడ్డి బుల్డోజర్ రాజకీయాలు చేస్తున్నారు గెల్లు శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు...వారం రోజులుగా బాసర ఐఐఐటీ విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు విద్యార్థులకు కనీసం వైఫై సౌకర్యం కల్పించడంలేదు పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి గోడ దూకి బాసర ఐఐటీకి వెళ్లారు అధికారంలోకి వస్తే నాలుగు ఐఐఐటీలు పెడతామని అన్నారు బాసర ఐఐఐటీకి రెగ్యులర్ వీసీ లేరు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే బాసర ఐఐఐటీని నిర్మించింది బాసర ఐఐఐటీకి

రాజీవ్ గాంధీ పేరు పెట్టారు రాజీవ్ గాంధీపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం ఉన్నా ఐఐఐటీ సమస్యలు పరిష్కారం కావాలి బాసర ఐఐఐటీ ఏమైనా పాకిస్థాన్ లో ఉందా...? బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి బాసర ఐఐఐటీని సందర్శించారు విద్యార్థులకు మినీ స్టేడియం కోసం మూడు కోట్లు కేటాయించారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బాసర ఐఐఐటీని పట్టించుకోవడం లేదు


# గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ (నవభూమి ప్రతినిధి)** గాజులరామారం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ సందర్శించి, గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, విఘ్నాలన్ని తొలగిపోయి ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన రఘుగౌడ్, యాం సాగర్, స్థానికులు పరశు రామ్, రాజు, పవన్ గౌడ్, అనిల్, శ్రీకాంత్ తదితరులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# మన కాళోజీ 'గొడవ' ప్రజల గొడవ




**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు కాళోజీ. అచ్చమైన తెలంగాణ వాడుక భాషలో కాళోజీ నారాయణరావు చేసిన రచనలు మాటల తూటాలు. నిరంకుశత్వంపై, అరాచక పాలనపై, అసమానతలపై విమర్శనాస్త్రాలు. ప్రతినిత్యం సామాన్యుల సమస్యలనే, హక్కుల పరిరక్షణే, ప్రజా శ్రేయస్సునే తన జీవితంగా భావించిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ. ప్రజాకవిగా పేరొందిన కాళోజీ స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా అందించిన స్ఫూర్తి, చేసిన సేవలు అనిర్వచనీయం. మన కాళన్న గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే మహోన్నత ఉద్దేశంతోనే కేసీఆర్ కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించారు. వైద్య విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టారు. వరంగల్‌లో సుందరమైన కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించారు. ధిక్కార స్వరం కాళోజీ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. కాళోజీ కలం.. సామాన్యుల గళం.. ప్రజలకు బలం. నేడు కాళోజీ నారాయణరావు జయంతి. ఆ మహనీయునికి నివాళులు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు!

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తాయి గూడెం సమీపంలోని ఆకేరు వరద నీటి ప్రవాహం లో కొట్టుకో పోయి మృతి చెందిన కుటుంబానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతీలాల్, యువ శాస్త్రవేత్త అశ్విని వరద నీటిలో మునిగి మృత్యు వాత పడిన విషయం పాఠకులకు విదితమే. ఫెడరేషన్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాలోతు శివ, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ముగిసిన 16వ కేంద్ర ఆర్థిక సంఘం సమావేశాలు







**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి–** కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం నేడు ప్రజాభవన్ లో పలు సంస్థలు రాజకీయ పార్టీలు స్థానిక సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయిలో సమావేశం అయింది. నేడు ఆర్థిక సంఘం చైర్మన్ డా. అర్వింద్ పనగారియా, సభ్యులు అజయ్ నారాయణ్ ఝా, అన్నీ జార్జ్ %ఎఞ్ప్రవష%, డా. మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండే ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల మేయర్లు చైర్మన్ లతో ముందుగా సమావేశమైంది. అనంతరం గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీపీలటోనూ , రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సంఘ సభ్యులతో అధికారులతో సమావేశమైంది. వ్యాపార వాణిజ్య సంస్థలైన అలీఫ్, ఫిక్కీ, సి.ఐ. ఐ ప్రతినిధులతో సమావేశం జరిగింది. సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి సిరిసిల్ల రాజయ్య, టి రామ్మోహన్ రెడ్డి, బిజెపి నుండి ఈటల రాజేందర్, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి టి హరీష్ రావు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, సిపిఎం నుండి నంద్యాల నరసింహారెడ్డి,, టిడిపి నుండి సామా భూపాల్ రెడ్డి, ఎన్ దుర్గాప్రసాద్, బీఎస్పీ నుండి జనత్కుమార్, బి ఈశ్వర్, ఎంఐఎం అక్బరుద్దీన్ ఓవైసీ, సయ్యద్ అమీన్ జాఫ్రీ, బలాల, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి సుధాకర్, బుర్ర రేణు గౌడ్, అబ్బాస్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

# నేతలకు సర్కార్ అండ

- బతుకమ్మ చీరల బకాయిలు తీర్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ విద్యార్థులు లో చేరాలంటే ఒడిశా, ఏపీకి వెళ్లాల్సిన పరిస్థితి. తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు పదేళ్లుగా చర్యలు తీసుకోలేదు. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసాం. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇనిస్టిట్యూట్ ఉండి తీరాలని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ సంవత్సరమే ఇనిస్టిట్యూట్ మొదలుపెట్టాలని మేం అధికారులను ఆదేశించాం. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసాం వచ్చే ఏడాది నుంచి స్కిల్స్ యూనివర్సిటీలో భవనం ఉండేలా చర్యలు తీసుకుంటాం నేత కార్మికుల కళ్లలో ఆనందం చూడాలని రూ.290కోట్ల బకాయిలు విడుదల చేసాం. గతంలో ఆర్భాటం,సినీ తారల తతళుకు బెళుకులు తప్ప.. నేతన్న ఆత్మగౌరవంతో బ్రతికే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ మేం బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం.. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. ఏడాదికి ఒక్కో సభ్యురాలికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంచి డిజైన్, క్వాలిటీ తో ముందుకు రావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ఏడాదికి దాదాపు కోటి 30 లక్షల చీరల ఆర్డర్ ను నేతన్నలకు ఇవ్వనున్నాం. సమాఖ్య సంఘాల ఎన్నికల నిర్వహణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశిస్తున్నా. రూ.30కోట్లున్న చేనేత రుణాలు మాఫీ చేసి చేనేత కార్మికుల రుణ విముక్తులను చేస్తాం. రైతన్న ఎంత ముఖ్యమో మాకు నేతన్న కూడా అంతే ముఖ్యం. మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా మీకు అండగా ఉంటా. ఎలక్షన్, సెలెక్షన్, కలెక్షన్ చేసిన వారిది త్యాగం కాదు తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన కొండా లక్ష్మణ్ బాపూజీది అసలు సిసలైన త్యాగం. త్యాగానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ. కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయించాం.ఇందుకు సంబంధించిన జీవో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా..









# విద్యార్థుల పోరాటానికి దిగివచ్చిన సర్కార్






**హైదరాబాద్, సెప్టెంబర్ 8, నవభూమి ప్రతినిధి-** గౌలిదొడ్డి కలశాలలో తొలగించిన ఫ్యాకల్టీని తిరిగి తీసుకోనున్నట్టు గురుకుల సెక్రెటరీ నుండి ప్రిన్సిపల్ కి సందేశం.. విద్యార్థుల పోరాటానికి దిగివచ్చిన సర్కార్. విద్యార్థుల పోరాటానికి మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ. నేడు గౌలిదొడ్డి గురుకుల కళాశాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతల బృందం. బీఆర్ఎస్ నేతల బృందం విద్యార్థులతో మాట్లాడుతున్న సమయంలోనే సెక్రెటరీ నుండి ప్రిన్సిపల్ కి ఫోన్ కాల్. గౌలిదొడ్డి గురుకుల కళాశాలలో తొలగించిన ఫ్యాకల్టీని తిరిగి కొనసాగిస్తామని సెక్రెటరీ నుండి ప్రిన్సిపల్ కి సందేశం. బీఆర్ఎస్ మద్దతుతో ఫలించిన విద్యార్థుల పోరాటం.

# వినాయకుని నిమజ్జనంలో రావుల శేషగిరి





**నవభూమి/ కుత్బుల్లాపూర్,** చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# నేడు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి: పోగుల లక్ష్మీ నారాయణ

**బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి:** తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా ఎట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీశాలి రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేడు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు ప్రతి గ్రామంలో, మండలంలో, డివిజన్ లో, నియోజకవర్గంలో, పట్టణంలో, జిల్లా కేంద్రంలో మీమీ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు

# గణనాథునికి పూజలు చేసిన మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 9:** అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ పరిధి ఓల్డ్ అల్వాల్ శ్రీలక్ష్మీనగర్ కాలనీలోని దుర్గామాత నల్ల పోచమ్మ అమ్మవారి గుడిలో కొలువుదీరిన గణనాధుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమములో కాలనీ అధ్యక్షుడు బి నాగేశ్వరరావు, గుడి కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సభ్యులు శివశరణప్ప, భాస్కర్ గౌడ్, అంటోనీ, స్వామి, సుబ్బారావు, అనిల్, మనోహర్ రావు, సాయిరాం గౌడ్, సిద్ధిరాంరెడ్డి, రవి, నారాయణ, సీతారామయ్య, శివరాజ్, గోపాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు, రాజు, సతీష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**గణేష్ మండపాలను దర్శించిన ఎమ్మెల్యే మర్రి**





అల్వాల్ సర్కిల్ కొత్తబస్తీ, ఇంద్రానగర్ లలో వెలసిన గణేష్ మండపాలను మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక కార్పోరేటర్ లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, నాయకులు, అనిల్ కిషోర్ గౌడ్, కార్యకర్తలు, గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## ■ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టురు మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 89 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ





కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవితామూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం

## ■ కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా యువజన క్రీడా శాఖ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ జయంతిని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అన్న కాళోజి మాటలు అందరికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన





కలం ద్వారా తెలంగాణ భాష, యాస ఎంత మంచిగుంటుందో రాసి మరీ చూపించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు








**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## అమెరికా టెక్సాస్‌లో ప్రవాసులతో మధుయాస్కి గౌడ్



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో భాగంగా ఆదివారం డల్లాస్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. రాహుల్ గాంధీ సదరు కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ పెట్రోడ తదితర ప్రముఖులతోపాటు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కూడా వేదికను పంచుకొని ప్రసంగించారు. టెక్సాస్ లో యూనివర్సిటీ విద్యార్థులతోనూ రాహుల్ గాంధీ ప్రత్యేక సమావేశం జరిగింది






## 3వ రోజున బొజ్జ గణపయ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు

- మహా విఘ్నేశ్వరున్నిపై భక్తుల అపార నమ్మకం, పెద్దలకు చిన్నారుల ఆరాధ దైవం..
- మాత శ్రీ శ్రీ శ్రీ పార్వతీ పరమేశ్వరులు తనయుడు ప్రదమగణాలలో శ్రీ గణ నాథునికి ఘనంగా పూజలు- పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు





**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 9 (నవభూమి ప్రతినిధి),** ఈరోజుపటాన్చెరు పట్టణంలోని గౌతంనగర్ కాలనీలోని వినాయక మండపని అత్యంత సుందరంగా, ఆధ్యాత్మికత వైపు చూపును బంధించేలా శ్రీ గణ నాథుని సంకిర్ధలను పెద్దలను కాకుండా చిన్నారులను ఆకర్షించే విధంగా చేశారు. అలాగే మన భారత దేశం మరియు సాంకృతి సంప్రదాయాలను ఆచరణలో ఉండే విధంగా మనల్ని చూసి ఇతర దేశాలు గౌరవించే విధంగా నుదిటి మీద కుంకుమ బొట్టు, వస్త్ర దర్ణలో కూడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నెల అలాగే పెద్దలను వేద పండితులను గౌరవాన్ని కపడే బాధ్యత ఉండాలి మనం అందరమూ, హైదరాబాద్ కు చెందిన యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్, కార్తీక్ ముదిరాజ్ అన్నారు.శ్రీ గణపయ్య స్వామి నవరాత్రి ఉత్సవాలు మండపాల వద్ద శ్రీ విఘ్నశ్వర స్వామికి పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరుల కుటుంబంతో సహా ప్రథమ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రథమ పూజలలో ఆధ్యాత్మికత శోబా సంతరించుకుంది భక్తుల అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి ఏకదంతున్ని నామా జపంతో ఆర్తి, అభిషేకాలు అర్చనలు ధూపదీప నైవేద్యాలతో పూజించారు.

## గణేష్ మార్కెట్ బృందం చతుర్భుజి బృందం వారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముల్లి పావని

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో సోమవారం రోజున వినాయక చవితి పండుగ సందర్భంగా ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పలు వార్డులలో పూజకు ముఖ్యతిథిగా హాజరయ్యారు. తర్వాత గణేష్ మార్కెట్ బృందం చతుర్భుజి బృందం వారి అన్నదాన కార్యక్రమంలో ముఖ్యతిథిగా ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా గణేష్ మార్కెట్ బృందం చతుర్భుజి బృందం వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కూడా సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరారు. ఘట్ కేసర్ మున్సిపల్ ప్రజలందరి మీద వినాయక దేవుని ఆశీస్సులు ఉండాలని తెలపడం జరిగింది. అదేవిధంగా 11 రోజుల పాటు జరిగే ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, 17 వ వార్డు కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు, 18 వ వార్డు కౌన్సిలర్ రవీందర్, మాజీ వార్డ్ మెంబర్ బర్ల దేవేందర్ ముదిరాజ్, సిరజ్, అబ్బసాని కృష్ణ యాదవ్. లంబ లక్ష్మణ్ యాదవ్, లంబ మహేష్ యాదవ్, అభిలాష్ యాదవ్, అందేలా సాయి యాదవ్, అజయ్ గౌడ్, లోకేష్, సారా శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్, బర్ల శివ కుమార్, గోదా సురేష్, లంబ లక్ష్మణ్, గణేష్ మార్కెట్ బృందం సభ్యులు భక్తులు పాల్గొన్నారు









## హెవీ వాటర్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** అశ్వాపురంమండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకి ఇళ్లలోకి నీరు చేరి నష్ట పోయిన 20 మంది భాదిత కుటుంబాలకు అదివారం హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెవీ వాటర్ ప్లాంట్ యూనియన్ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, కేశవరావు, మిలట్రీ ఆఫీసర్ సుబ్బారావు, అయేషా, శారద, అక్కిని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, దంతాల జగదీష్, కమటం వీరన్న, మానాది వెంకన్న, సర్వ కళ్యాణ్, ఉప్పు మహేష్, తదితరులు పాల్గొన్నారు

## రేపు ప్రజావాణి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో హైదరాబాదులోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం వాయిదా వేసి బుధవారం అనగా ఈ నెల 10న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం 11వ తేదిన జరుగుతుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు ఏవైనా అర్జీలు ఇచ్చేవారు ఇట్టి మార్పును గమనించి మంగళవారానికి బదులుగా బుధవారం వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్లైవుడ్ షాపులో ప్రమాదం







కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి) గాజుల రామారం మహాదేవపురం చౌరస్తాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగినందువలన ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ బూడిదయింది. కాలిపోయింది ఈ సందర్భముగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గార్లతో కలిసి పరిశీలించి బాధితులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ జగదీశ్వర్ రెడ్డి భాస్కర్ గణపతి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పటేల్ కుంట పార్కు వద్ద గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని హుడా(పటేల్ కుంట) పార్క్ వద్ద సీనియర్ సిటిజన్స్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

- **కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**
- **ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ,కూకట్ పల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులకు సన్మానం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కూకట్ పల్లి మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కూకట్ పల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, మేకల రమేష్, మధు గౌడ్, గూడెపు నాగరాజు, సునిల్ యాదవ్, జ్యోతి, కృష్ణవేణి, ఎంఈఓ హరీష్ చంద్ర, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు

- **విద్యార్థులు చక్కగా చదువుకొని నవసమాజ నిర్మాతలుగా ఎదగాలి**
- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 9:** చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్యార్థులు చక్కగా చదువుకొని నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. సోమవారం వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. కళాశాల తరగతి గదులు, నిరుపయోగంగా ఉన్న రూమ్ లు, బెస్మెంట్ దశలో ఉన్న నిర్మాణాలు, గ్రౌండ్, పరిసరాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అదనంగా వేర్వేరు టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదిలో విద్యా బోధనను గమనించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యా పట్ల తనకువున్న అభిరూచిని విద్యార్థులతో పంచుకుంటూ, నేను జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ అంటూ వారితో సంభాషణ ప్రారంభించారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివి





నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయంతో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన డ్రగ్స్, మాదక ద్రవ్యాలను విద్యార్థులు, యువత వాడవద్దని కలెక్టర్ సూచించారు. తెలువనితనం, ఫ్యాషన్ మోజులలో పడి సమాజంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని ఆరికట్టేందుకు అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్, సిగరేట్ త్రాగడం ద్వారా జరిగే ప్రమాదాల వలన మనమే కాకుండా మన కుటుంబం కూడా చాలా నష్టపోతుందని కలెక్టర్ హితబోధన చేశారు. ఈ సందర్భంగా వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- **17న అమరవీరుల సభ**

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 9:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న ఖమ్మల పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్ద నివాళులర్పించడం, చిమ్మపుడి, పాపటపల్లి గ్రామాల్లో కామ్రేడ్ రజబ్లీ విగ్రహం వద్ద నివాడులర్పించడం జరుగుతుందని పోటు ప్రసాద్ తెలిపారు. ఈనెల 13న ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో కామ్రేడ్ గంగవరపు శ్రీనివాసరావు విగ్రహం వద్ద నివాళులర్పించడం, తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో కామ్రేడ్ చానా వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద, నేలకొండపల్లిలో కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద, ముదిగొండ మండలం గోకినేపల్లిలో కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ యర్రమనేని వెంకటనర్సయ్య స్థూపాల వద్ద నివాళు లర్పించడం జరుగుతుందన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి:** శశాంక్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాల నిర్వహణ అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ మొదటగా జరుపుకునే పండుగల లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు విగ్నేశ్వరుని పూజ చేసిన చో విఘ్నాలు తొలగి ఆయురారోగ్యంతో అష్ట ఐశ్వర్యాలను పొందుతారని తెలియజేశారు విగ్నేశ్వరుని ఆశీస్సులు మా కాలనీ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపు కుంటున్నాం ఇక్కడి ప్రజల ఆశీస్సులు అండదండలతో జరుపుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనంద్ గణేష్ రోహిత్ క్రాంతి కోటేష్ రంజిత్ వంశీ మనోజ్ మధు వినయ్ నాని పద్మ వెంకటేష్ గౌతమ్ ఓ ఆర్ కె రణధీర్ రెడ్డి గౌతం బండి రెడ్డి అక్షర నేహా పాల్గొన్నారు

## ఆనంద్ బాగ్‌లోని శ్రీ బందర్ పోచమ్మ దేవాలయ ధర్మకర్త పద్మారావు కన్నుమూత నేడు అంత్యక్రియలు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో గల చారిత్రాత్మకమైన శ్రీ బందరు పోచమ్మ దేవాలయ ధర్మకర్త ఈ పద్మారావు ( 70 ) తీవ్రమైన అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం ఆయన తృతీయ శ్వాస విడిచారు. ఆయనకు భార్య ,కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ విదేశాల్లో నివసిస్తున్నారు. పద్మారావు శ్రీ బందర్ పోచమ్మ ఆలయ అభివృద్ధికి గత 50 ఏళ్లుగా విశిష్టమైన సేవలు అందించి ఆలయం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. సుమారు పదేళ్ల క్రితం ఆయన శిరిడి సాయిబాబా దేవాలయం కూడా దాతల సహకారంతో పెద్ద ఎత్తున నిర్మించారు. పద్మారావు టి అంజయ్య ముఖ్యమంత్రి ఉన్న రోజుల్లో ఆయన క్రియాశీలక రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి అంజయ్యకు అత్యంత సన్నిహితుడిగా చాలా రోజులుగా కొనసాగారు. ఆ తర్వాత రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపకుండా ఆయన ఆధ్యాత్మికత వైపు ఆయన అడుగులు వేసారు. ఈ క్రమంలోనే ఆనంద్ బాగ్ లోని శ్రీ బందర్ పోచమ్మ దేవాలయం తో పాటు, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని కూడా నిర్మించి ఆధ్యాత్మికమైన సేవలో ఉన్నారు. గత కొంతకాలంగా ఆయన తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 8న ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. పద్మారావు అంత్యక్రియలను ఈస్ట్ ఆనంద్ బాగ్ లోని స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పద్మారావు మృతికి పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు

## గణనాథునికి పూజలు నిర్వహించిన అంబలి ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్–నవభూమి:** మల్లంపేట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు అంబలి ఆంజనేయులు తదితరులు.



## సమస్యలను పరిష్కరించాలని ఫిర్యాదులు






**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిళ్లు కుత్బుల్లాపూర్,గాజులు రామాపురం సర్కిల్ లో ప్రజా వాణి కార్య క్రమం జరిగింది. టౌన్ ప్లానింగ్ 4, ఇంజనీరింగ్ 2, శానిటేషన్ 2, ఎలక్ట్రికల్ 1,ఎంటామాలాజీ, గాజులరామరం ఇంజనీరింగ్ 3,టౌన్ ప్లానింగ్ 1 ఆయా కాలనీల నుంచి సమస్యలను పరిష్కరించాలని కమీషనర్లు నర్సింహ, మల్లారెడ్డి లకు ఫిర్యాదు అందజేశారు

## రాజ్యాంగంలో 6 నుంచి పదో తరగతి పాఠ్యాంశంగా చేర్చాలి



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యాంశంగా చేర్చాలని జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమం లో భాగంగా 20 రోజు కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి దళిత సంఘాల ఐక్యవేదిక మహిళ విభాగం చైర్మన్ ఎస్తేరు రాణి గారు యాదమ్మ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఎస్తేరు రాణి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం తెలిసినటువంటి వాళ్ళు కొంతమంది ఉండడం బాధాకరం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా భారతదేశ ప్రజలందరూ తెలుసుకోవాలని అలా జరగాలంటే కచ్చితంగా ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు కచ్చితంగా పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చేస్తున్న మంచి ఇంటి అంజన్న కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ప్రతి ఉద్యమంలో మేం పాల్గొని భారత రాజ్యాంగం పాఠ్యాంశం చేర్చేంతవరకు మేము ఈ పోరాటంలో కొనసాగితామని రానమ్మ , యాదక్క చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మంచింటి అంజన్న బోడ ప్రభాకర్లు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది

## వినాయక నిమజ్జనంలో రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ పరిధిలో సచిన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రాగుల శేషగిరి వారితోపాటు రావుల రిషింద్ర సాగర్ మురళీకృష్ణ గడ్డమీది కుమార్ బట్ట శివ కుమార్ అజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు





## ‘కలర్స్ ఆఫ్ జాఫ్నా’ క్యాంపెయిన్ పిఎటిఎ గోల్డ్ అవార్డు గెలుచుకున్న శ్రీలంక ఎయిర్‌లైన్స్




**హైదరాబాద్, 09 సెప్టెంబర్ ( నవభూమి):** శ్రీలంక ఎయిర్‌లైన్స్ 28 ఆగస్టు 2024న బ్యాంకాక్‌లో జరిగిన పసిఫిక్ ఆసియా ట్రావెల్ అసోసియేషన్ (పిఏటిఏ) గోల్డ్ అవార్డ్స్ 2024లో “మార్కెటింగ్–క్యారియర్” విభాగంలో గోల్డ్ అవార్డును అందుకుంది, దాని మార్కెటింగ్ ప్రపంచ ఆకర్షణను పునరుద్ఘాటించింది. కమ్యూనికేషన్ ప్రయత్నాలు. “కలర్స్ ఆఫ్ జాఫ్నా” అనే ప్రచారం, ద్వీపం యొక్క శక్తివంతమైన ఉత్తరాన్ని ప్రత్యేకంగా గుర్తించడానికి ఏదైనా శ్రీలంక సంస్థ చేసిన మొదటి మార్కెటింగ్ ప్రచారం. ఇటీవల ఆసియాలో అత్యంత తక్కువగా అంచనా వేయబడిన ప్రదేశాలలో ఒకటిగా జాఫ్నాను సీఎన్ఎన్ పేర్కొనడంతో ప్రచారం యొక్క సమయస్ఫూర్తి మరింత పునరుద్ధరించబడింది. ఈ సంవత్సరం, పిఏటిఏ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 కంటే ఎక్కువ ఎంట్రీలలో 24 ట్రావెల్ టూరిజం ఎంటిటీలను సత్కరించింది, 23 మంది పరిశ్రమ నిపుణుల బృందంచే నిర్ణయించబడింది.
ఎయిర్‌లైన్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రచారాలలో ఒకటి, ‘కలర్స్ ఆఫ్ జాఫ్నా’ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో 500,000 ఎంగేజ్‌మెంట్‌లతో 14,000,000కి పైగా చేరువైంది. శ్రీలంక ఎయిర్‌లైన్స్, మార్కెటింగ్ హెడ్, సమిందా పెరెరా మాట్లాడుతూ, “మా మేనేజ్‌మెంట్, మా విలువైన భాగస్వాములు మరియు నా బృందం మాకు అందించిన ప్రోత్సాహం మరియు మద్దతుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, వారు లేకుండా ఇది ఎప్పటికీ సాధ్యం కాదు. కాలానుగుణంగా, మేము శ్రీలంకను కొత్త దృక్కోణాలలో ప్రదర్శించడానికి ప్రయత్నించాము మా ప్రయత్నాలను పరిశ్రమ సోదరులు మరియు ప్రయాణికులు ఒకే విధంగా గుర్తించారని ధృవీకరించడం మాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. ‘కలర్స్ ఆఫ్ జాఫ్నా’ అనే ప్రచార శీర్షికకు నిజం చేస్తూ, విజువల్స్ – ఇమేజరీ మరియు వీడియోగ్రఫీ రెండూ – జాఫ్నాను నిర్వచించే అనేక రంగులను హైలైట్ చేస్తాయి. దాని వాటర్‌ఫ్రంట్‌లు మరియు చారిత్రాత్మక కోట నుండి రంగురంగుల ఆలయ ఇంటీరియర్స్, ఉత్సవాలు వంటకాల వరకు, దృశ్యమాన టోనాలిటీ నగరం యొక్క కొత్తదనం, ఉత్సాహం చైతన్యాన్ని సంగ్రహించే విభిన్నమైన ఇంకా అద్భుతమైన రంగులను నొక్కి చెబుతుంది. ఈ వీడియో రిథమిక్ సౌండ్‌ట్రాక్‌తో మెరుగుపరచబడింది, టెంపోలు నగరం యొక్క సహజమైన ఆటుపోట్లు ప్రవాహాన్ని ప్రతిబింబిస్తాయి – దాని ఉత్సవాల ప్రశాంతత శక్తివంతమైన శక్తి మధ్య చక్కటి వ్యత్యాసం. ప్రమోషనల్ డ్రైవ్‌ను పూర్తి చేస్తూ, ఎయిర్‌లైన్స్ లీజర్ ఆర్మ్ అయిన శ్రీలంకన్ హాలిడేస్, జాఫ్నాలోని ఉత్తమమైన వాటిని ప్రదర్శించే హాలిడే ప్యాకేజీల శ్రేణిని పరిచయం చేసింది, జెట్ వింగ్ హెూటల్స్ ప్రత్యేక హాస్పిటాలిటీ భాగస్వామిగా ఉంది. ముఖ్యంగా, జెట్వింగ్ హెూటల్స్ ప్రతిష్టాత్మకమైన “క్లైమేట్ చేంజ్ ఇనిషియేటివ్” విభాగంలో గౌరవించబడిన శ్రీలంక నుండి ఇతర పి ఎ టి ఎ అవార్డు గ్రహీత.

## లక్ష్మి దేవర ఆలయం వద్ద మహా అన్నప్రసాద వితరణ

**కాటారం,సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి గ్రామంలో గల లక్ష్మి దేవర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజులో బాగంగా గణపతికి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సౌజన్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి  ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు  కొలన్ రాజశేఖర్ రెడ్డి తో కొత్తగా  వచ్చిన నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్  సౌజన్య ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ పూల గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు , రఫియా బేగం,వీరబాబు గౌడ్, అరవింద్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సామ్రాజ్యలక్ష్మి, కృష్ణంరాజు, లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్ , వరగాని వాసు, కుమార్ యాదవ్, టేకుల ప్రవీణ్, శైలం యాదవ్, మల్లికార్జున్, మౌలెశ్వరరావు, రామచంద్రనాయక్, బాలకృష్ణ, ఈశ్వరమ్మ , రమ, నగీన, ఎర్రోళ్ల విష్ణు, మహేందర్, సన్నీ విజయ్ కుమార్, దేవా, తులసీదాస్, రవీందర్, రమేష్, గోలి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, బిక్కన్ షా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.













# చదువులో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ లోని నార్త్ సిటీ హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్  ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపబడిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక విద్యార్థి అభివృద్ధి, లక్ష్యసాధనలో గురువులతోపాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత లక్ష్యాలను సాధిస్తే అదే మనం గురువులకు ఇచ్చే గురుదక్షిణ అవుతుందన్నారు. అనంతరం హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను నిర్వాహకులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్, ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,  పాల్గొన్నారు













# విఘ్ననాయకుడి పూజలకు ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ పలు ఆహ్వానాలు

**కుత్బుల్లాపూర్( నవభూమి  ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే  నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానందని కలిసి విఘ్న నాయకుడి పూజకు ఆహ్వానిస్తూ  పలు ఆహ్వాన పత్రికలు  అందజేశారు.















# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్‌కు ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** వివేకానందనగర్ డివిజన్‌లో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి కూకట్ పల్లి సీఐ కొత్తపల్లి ముత్తు, ఎస్సైలు దీక్షిత, రామకృష్ణ లు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీఐ ముత్తు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు కలిసి మెలిసి బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్న కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి , కాలనీవాసులు కమిటీ సభ్యులు జి ప్రసాద్, డాక్టర్ వంశీ సుధాకర్, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నాగేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, వజ్ర శేఖర్ రెడ్డి, భార్గవ్, నందు, సాయి, రిత్విక్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌ని పరిశీలించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ ఆలయం వద్ద జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన బేబీ పాండ్ ని అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలని నిమజ్జనము చేయడానికి ఈ బేబీ పాండ్ 11 రోజులపాటు అక్కడ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మూడు ఫీట్ల వినాయక విగ్రహాల వరకు ఈ బేబీ పాండ్లో నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. అక్కడికి వచ్చే భక్తులకి జలమండలి ద్వారా త్రాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులందరూ ఈ బేబీ పాండ్ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు

## కెపిహెచ్బి గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి లు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేపీహెచ్ బీ కాలనీ నల్ల పోచమ్మ ఆలయం రోడ్ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు శేరి సతీష్ రెడ్డి, నాయకులు సంజీవరావు ,మేకల మైకేల్, అరవింద్ రెడ్డి,.ఫణీంద్ర, రేష్మ, తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09, ( నవభూమి ప్రతినిధి ) :** టీపీసీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులైన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీ రంగం మాట్లాడుతూ ఎన్ఎస్ యూఐ యూత్ కాంగ్రెస్, పీసీసీలో అనేక హోదాలలో పనిచేసి సుదీర్ఘ కాలంగా పార్టీకి విశేష సేవలు అందిస్తున్న యంగ్ డైనమిక్ లీడర్, ఎమ్మెల్సీ, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అని అన్నారు. పార్టీ పట్ల అంకితభావం అచంచలమైన విశ్వాసంతో నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవంలో తనవంతు పాత్ర పోషించిన నాయకుడన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర 4వ టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైనందుకు అభినందనలు తెలియచేసారు. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవమన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీ వెల్ఫేర్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కి శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్( బీసీ) వెల్ఫేర్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్ ని సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారిని పదవులు దక్కుతాయని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి రుజువు చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, రేష్మ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో, నల్ల పోచమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాధునికి ప్రత్యేక పూజలు

## పూజల్లో పాల్గొన్న బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి డివిజన్ కొమ్మనిగడ్డలో గల శ్రీ నల్ల పోచమ్మ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చెర్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి-** హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు. ముచ్చెర్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం. పూర్తిగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్న సీఎం. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అవసరమైతే నూతన సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించిన సీఎం. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి కావాల్సిన రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించిన సీఎం.



# భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

**(1వ) హైదరాబాదు, సెప్టెంబర్ 9, నవభూమి ప్రతినిధి -** వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్%డ%బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రిగారు అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాటశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలకు చాలా ఇండ్లల్లోకి నీరు చేరి ఇంటి యజమాని భూ పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన పత్రాలు తడిచిపోయాయి, కొట్టుకుపోయాయి. ఈ బాధితులందరూ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆ డూప్లికేట్ పత్రాలను అందిస్తారని ఈ విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతి గింజను కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

**ఆ నష్టాన్ని వారినుండే వసూలు చేయాలి:** మైన్స్ కు సంబంధించి వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. రెండు ఏజెన్సీలు 18 లక్షల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలను పోశారని అధికారులు వివరించారు.